


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 28-12-2024 | సంపుటి - 21 | సంచిక -251 | రూ : 4 | పేజీలు: 8


## మాజీ ప్రధాని మన్మోహన్

# ఆర్థిక సంస్కరణల రూపకర్త

- ఆయన మృతదేహానికి నివాళులర్పించిన ప్రముఖులు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ నివాళి
- సంతాపం వ్యక్తం చేసిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్

**నేషనల్ బ్యూరో :** ఆర్థిక సంస్కరణల రూపకర్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులర్పించారు. మన్మోహన్ నివాసానికి చేరుకున్న రాష్ట్రపతి ముర్ము.. అక్కడ మాజీ ప్రధాని పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరోవైపు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్ కూడా మన్మోహన్‌కు నివాళులర్పించారు.

**మాజీ ప్రధాని మృతి పై మాజీ రాష్ట్రపతి సంతాపం**

**భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి మన్మోహన్ సింగ్**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తీవ్ర సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు మాత్రమే కాదని, వ్యక్తిగతంగా తనకు కూడా లోటేనని అన్నారు.ఆయన భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పిగా తాను భావిస్తానని, తాను ఆయనకు నివాళులు అర్పిస్తున్నానని రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక సెల్ఫీ వీడియోను రిలీజ్ చేశారు. వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు.



### మన్మోహన్ సింగ్ కు ప్రధాని మోడీ నివాళి

**మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పార్థివదేహానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఉదయం మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్న ప్రధాని ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భార్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మోదీతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు కూడా మాజీ ప్రధానికి నివాళులర్పించారు.**



## వారం రోజులు

# సంతాప దినాలు

- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కాంగ్రెస్ ఘన నివాళి
- వారం రోజుల పాటు ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు ఉండవు

**తెలంగాణ బ్యూరో :** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ పాటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు నేడు సెలవును ప్రకటించారు. రేపటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.

## ముంబై ఉగ్రదాడి కుట్రదారు హఫీజ్ మృతి

- లాహోర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా గుండెపోటు

**తెలంగాణ బ్యూరో :** ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్ ఈటీ) డిప్యూటీ చీఫ్ హఫీజ్ అబ్దుల్ రెహ్మాన్ మక్కీ ఈరోజు పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. కొద్ది రోజులుగా లాహోర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ.. ఈ రోజు తెల్లవారుజామున ఆయన చనిపోయాడని జమాత్‌ఉద్‌దవా అధికారి ధృవీకరించారు. 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో అతనిని దోషిగా నిర్ధారించడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. 26/11 ముంబై టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది.



## కరెంట్ చార్జీల పెంపుపై వైసీపీ పోరుబాట

- 6 నెలల్లోనే విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిందని నిరసన
- రాష్ట్ర ప్రజలపై 15000 కోట్ల అదనపు భారం
- చార్జీల పెంపు వెనక్కి తీసుకోవాలని డిమాండ్

**ఏపీ బ్యూరో:** కరెంట్ ఛార్జీల పెంపుపై వైసీపీ పోరుబాటను నిర్వహించింది. చంద్రబాబు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపిస్తు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది. రాష్ట్రప్రజలపై రూ. 15 వేల కోట్ల అదనపు భారం మోపిందని ఆరోపించింది. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరిలో మాజీ మంత్రి రోజా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ అన్నట్లుగా చంద్రబాబు పాలన ఉందని విమర్శించారు. ఓటేసిన ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం కాటేస్తుందని ఆరోపించారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసనలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని, ఎన్నికలకు ముందు మాటలకు ఇప్పటి చేతలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అమరావతికి లక్ష కోట్లు ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో విద్యుత్ బిల్లులు తగ్గించాలని రైతులు డిమాండ్ చేస్తే వారిపై కాల్పులు జరిపిన ఘనుడు చంద్రబాబు అన్ని ఆరోపించారు.





### త్వరలో రష్యా చైనా అధ్యక్షుల భేటీ

**నేషనల్ బ్యూరో:** సుదీర్ఘకాలంగా రష్యా- ఉక్రెయిన్ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ రష్యా లో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు బీజింగ్ లోని రష్యా రాయబారి ఇగోర్ మోర్గులోవ్ పేర్కొన్నారు.జిన్పింగ్ పర్యటనలో ప్రాధాన్యతాపరంగా రహస్యమేమీ లేదు. ఉక్రెయిన్పై రష్యా వైఖరిని బీజింగ్ అర్థం చేసుకుంది. అంతర్జాతీయ రంగాలలో రష్యా, చైనాలపై పశ్చిమదేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ విధానాలపై ఇరుదేశాలు మరింతగా స్పందించాల్సిన అవసరం ఉంది' అని ఇగోర్ తెలిపారు. అధ్యక్షుడు వచ్చే ఏడాది రష్యాలో పర్యటించనున్నట్లు తెలిపారు. అయితే, కచ్చితమైన తేదీలను వెల్లడించలేదు. ఈ పర్యటనకు సంబంధించి చైనా విదేశాంగశాఖ ఏ ప్రకటన చేయలేదు

## ఈ నెల 31 వరకు కేటీఆర్ కు మధ్యంతర బెయిల్ పొడిగింపు

- ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో

**తెలంగాణ బ్యూరో :** ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని వారం రోజుల క్రితం హైకోర్టు ఏసీబీని ఆదేశించిన సంగతి తెలిసిందే.





## అల్లు అర్జున్

# పిటిషన్ పై విచారణ

- 14 రోజుల రిమాండ్ నేటితో ముగియనుంది
- ఇప్పటికే మధ్యంతర బెయిల్ లో బయట ఉన్న అల్లు అర్జున్

**తెలంగాణ బ్యూరో:** సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ యాకర్ అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేసేందుకు పీపీ సమయం కోరారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.గతంలో విధించిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగియనుంది. అయితే ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు ఇప్పటికే మధ్యంతర బెయిల్ ఇచ్చింది. పుష్ప 2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనపై అరెస్టయిన అల్లు అర్జున్‌కు ఈ నెల 13న హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. తొక్కిసలాటలో మరణించిన మహిళ భర్త ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసులో అరెస్టు చేయకుండా బెయిల్ మంజూరు చేయాలంటూ అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిసన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ఎదుట సుదీర్ఘ వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌తోపాటు సంధ్య థియేటర్ యజమానులు ఇద్దరికి మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. ఇంకా అరెస్ట్ కాని ఇతర నిందితుల్లో నలుగురు సంధ్య థియేటర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు ఉత్తర్వులను జారీచేశారు.



# మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై కేంద్ర హోంశాఖ కీలక ప్రకటన

దిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఉదయం 11.45గంటలకు ఆయన అంతిమ సంస్కారాలు జరుగుతాయని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సైనిక లాంఛనాలతో తుది వీడ్కోలు పలికేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కేంద్ర రక్షణ శాఖను కోరినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది.

**స్మారక స్థలం నిర్మాణం కోసం ప్రధానికి ఖర్గే లేఖ.. :** మరోవైపు, మన్మోహన్ సింగ్‌కు అంత్యక్రియలు నిర్వహించే ప్రదేశంలో స్మారక స్థలం నిర్మించాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్‌కు స్మారక స్థలం ఏర్పాటుపై ఉదయం ప్రధానితో ఫోన్‌లో మాట్లాడిన ఖర్గే.. తాజాగా ఈ అంశంపై ఆయనకు రెండు పేజీల లేఖ రాశారు. రాజనీతిజ్ఞులు, మాజీ ప్రధానమంత్రులకు అంత్యక్రియలు జరిగిన స్థలంలోనే వారి స్మారకాలను నిర్మించిన సంప్రదాయాన్ని గుర్తు చేశారు. దేశ ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ అత్యంత గౌరవనీయమైన స్థానాన్ని కలిగి ఉన్నారని, ఆయన సేవలు, సాధించిన విజయాలు అపూర్వమైనవన్నారు.దిల్లీలోని మోతీలాల్ నెహ్రూ రోడ్డులో మన్మోహన్‌సింగ్ నివాసంలోనే ఆయన పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. శనివారం ఉదయం 8 గంటలకు అక్కడి నుంచి ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తరలిస్తారు.



## మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

* నిన్న రాత్రి తుది శ్వాస విడిచిన మన్మోహన్ సింగ్
* పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి
* మన్మోహన్ అంటేనే సంస్కరణలు గుర్తుకొస్తాయన్న మల్లు రవి

మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి విజ్ఞప్తి చేశారు. మన్మోహన్ లేని లోటు ఈ దేశానికి తీరనిదన్నారు. మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు. ఢిల్లీలో ఆయన పార్థివదేహానికి ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు. మల్లు రవి కూడా ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మన్మోహన్ అంటేనే సంస్కరణలు గుర్తుకు వస్తాయన్నారు. భారతదేశం ఒక మహానేతను కోల్పోయిందన్నారు. ఆర్థికమంత్రిగా, ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి భారత రత్న ఇవ్వాలన్నారు.

## ప్రజలకు ఏం చేయాలని మన్మోహన్ ఎప్పుడూ ఆలోచిస్తుండేవారు

* దేశ అభ్యున్నతికి మన్మోహన్ ప్రాధాన్యత ఇచ్చారన్న అన్నా హజారే
* దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారని కితాబు
* ఆయన మన మనసుల్లో చిరకాలం నిలిచి ఉంటారని వ్యాఖ్య



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే సంతాపాన్ని ప్రకటించారు. దేశ అభ్యున్నతికి, సమాజ సంక్షేమానికి మన్మోహన్ ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. పుట్టినవారంతా మరణిస్తారని... కానీ, వారు చేసిన గొప్ప పనులు, వారసత్వం మాత్రం మిగిలిపోతాయని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను మన్మోహన్ చూపించారని కొనియాడారు. 2010లో తాము అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టినప్పుడు తనను మన్మోహన్ చర్చలకు ఆహ్వానించారని అన్నా హజారే గుర్తు చేసుకున్నారు. అవినీతిని వ్యతిరేకించిన మన్మోహన్... లోక్ పాల్, లోకాయుక్త చట్టాలకు సంబంధించి వెంటనే నిర్ణయాలు తీసుకున్నారని కితాబిచ్చారు. అనునిత్యం దేశానికి, దేశ ప్రజలకు ఏం చేయాలనే దానిపై ఆలోచించేవారని చెప్పారు. మన్మోహన్ భౌతికంగా దూరమైనా... మన మనసుల్లో చిరకాలం నిలిచి ఉంటారని అన్నారు.



## కుమార్తె వచ్చాకే మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

* గత రాత్రి కన్నుమూసిన మన్మోహన్ సింగ్
* అమెరికా నుంచి బయల్దేరిన కుమార్తె
* ఈ అర్ధరాత్రి తర్వాత భారత్ చేరుకునే అవకాశం
* మన్మోహన్ అంత్యక్రియలు రేపు జరుగుతాయన్న కాంగ్రెస్ వర్గాలు

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరిన కాసేపటికే తుది శ్వాస విడవడం తెలిసిందే. రెండు పర్యాయాలు ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ ఇక లేరన్న వార్త తెలిసి యావత్ భారతావని విచారంలో మునిగిపోయింది. మన్మోహన్ భౌతికకాయం ప్రస్తుతం ఢిల్లీలోని నివాసంలో ఉంది. ఆయనకు పూర్తిస్థాయి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన పార్థివదేహంపై జాతీయ పతాకాన్ని కప్పి ఉంచారు. కాగా, మన్మోహన్ సింగ్ కుమార్తెల్లో ఒకరు అమెరికా నుంచి రావాల్సి ఉండడంతో, ఆయన అంత్యక్రియలను రేపు నిర్వహించనున్నారు. ఆమె అమెరికాలో విమానం ఎక్కినట్టు తెలుస్తోంది. నేటి అర్ధరాత్రి తర్వాత భారత్ చేరుకుంటారని కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ వెల్లడించారు. ఇక, ప్రజల సందర్శనార్థం మన్మోహన్ సింగ్ భౌతికకాయాన్ని ఢిల్లీలోని పార్టీ కార్యాలయానికి తరలించనున్నామని, అయితే దీనికి సంబంధించిన కార్యాచరణ మన్మోహన్ కుమార్తె వచ్చాక ఖరారు చేస్తామని ఆయన చెప్పారు.

# మన్మోహన్ ఒక ఛాంపియన్

### అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్

* రెండు దశాబ్దాల్లో అమెరికా, భారత్ కలిసి సాధించిన వాటికి పునాది వేసింది మన్మోహనేనని వెల్లడి
* ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా భారత్ ఆయనను గుర్తుంచుకుంటుందన్న బ్లింకెన్
* సంబంధాలు బలోపేతం కావడంలో మన్మోహన్ పాత్రను అమెరికా గుర్తుంచుకుంటుందన్న బ్లింకెన్



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ సంతాపం తెలిపారు. అమెరికాభారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఛాంపియన్‌లలో మన్మోహన్ సింగ్ కూడా ఒకరు అని గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేశారు. భారత్అమెరికా మధ్య కొత్త తరం సంబంధాలకు పునాది వేయడంలో మన్మోహన్ సింగ్ పాత్ర ఎంతో ఉందన్నారు. మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో అమెరికా తరఫున భారత ప్రజలకు సంతాపం తెలియజేస్తున్నామన్నారు. గత రెండు దశాబ్దాలలో మన రెండు దేశాలు కలిసి సాధించిన వాటికి పునాది వేసిన ఘనత మన్మోహన్ సింగ్‌దే అన్నారు. అమెరికా భారత్ మధ్య పౌర అణు ఒప్పందం ముందుకు వెళ్లడంలో ఆయన కృషి ఉందన్నారు. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్‌ను భారతదేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. అమెరికా, భారత్ మధ్య సంబంధాలు మరింత దృఢంగా కావడంలో మన్మోహన్ సింగ్ పాత్ర ఉందని, ఆయనను అమెరికా ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు.

## ఇదీ ఆయన గొప్పతనం... గుడ్ బై ఫ్రెండ్... మై భాయ్ మన్మోహన్

* ఆయనతో నా జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచి ఉండిపోతాయన్న మలేషియా ప్రధాని
* భారత ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని ప్రశంస
* ఓ కేసులో తాను జైలుకు వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్ తన కొడుక్కి స్కాలర్‌షిప్‌లు ఆఫర్ చేశారని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం గుర్తు చేసుకున్నారు.



మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. కొంతమంది మన్మోహన్ సింగ్ చేసిన పనులను గుర్తు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా మలేషియా ప్రధాని తాను క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మన్మోహన్ తన కుటుంబానికి స్కాలర్‌షిప్ ఆఫర్ చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. మన్మోహన్ సింగ్‌లో మానవీయ కోణం దాగి ఉందని పేర్కొన్నారు. మన్మోహన్ వంటి గొప్ప మిత్రుడు మరణించారనే వార్త తనను కలిచివేసిందని రాసుకొచ్చారు. భారతదేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా ఆయన కీర్తి గడించారని గుర్తు చేసుకున్నారు. ప్రపంచ ఆర్థిక దిగ్గజంగా భారత్ ఆవిర్భవించడంలో ప్రధానిగా ఆయన పాత్ర ఉందని పేర్కొన్నారు. 1990వ దశకంలో తాను, మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రులుగా పని చేశామని, ట్రాన్స్‌ఫార్మేటివ్ విధానాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం తనకు దక్కిందన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసే అంశాలను తాము పంచుకున్నట్లు వెల్లడించారు. ఓ ప్రధానమైన కేసును వెలికితీయడంలోనూ తాము సహకరించుకున్నామని తెలిపారు. రాజకీయ నేతగా ఆయన కాస్త ఇబ్బందిపడినప్పటికీ దృఢ సంకల్పం కలిగిన గొప్ప రాజనీతిజ్ఞుడన్నారు. రాబోయే తరాలకు స్ఫూర్తినిచ్చే వారసత్వాన్ని ఆయన కొనసాగించారన్నారు. భావితరాలకు ఆయన స్ఫూర్తిదాయక నేత అని రాసుకొచ్చారు.

ఇలాంటి సమయంలో మలేషియన్లకు ఓ విషయం చెప్పాలని, అయితే ఇది తన వ్యక్తిగత జీవితానికి సంబంధించినదని పేర్కొన్నారు. తాను జైల్లో ఉన్న సమయంలో మన్మోహన్ సింగ్ తన పట్ల ఎంతో దయ చూపారని, తన తనయుడికి స్కాలర్‌షిప్ ఆఫర్ చేశాడని, కానీ దానిని తాను తిరస్కరించానన్నారు. కానీ ఇది ఆయనలో మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. తాను జైల్లో ఉన్న చీకటి రోజుల్లో నిజమైన స్నేహితుడిగా అండగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన గొప్ప వ్యక్తి అని, ఆయనతో జ్ఞాపకాలు తన హృదయంలో ఎప్పటికీ నిలిచి ఉండిపోతాయని పేర్కొన్నారు. 'గుడ్ బై ఫ్రెండ్.. మై భాయ్, మన్మోహన్' అంటూ తుది వీడ్కోలు పలికారు.

## మన్మోహన్ కు కడసారి వీడ్కోలు పలికిన సోనియా

* నిన్న రాత్రి కన్నుమూసిన మన్మోహన్ సింగ్
* నేడు మన్మోహన్ నివాసానికి వచ్చిన సోనియా, రాహుల్
* మన్మోహన్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచిన సోనియా
* కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.



సోనియా గాంధీ నిన్న అస్వస్థతకు గురయ్యారు. అయితే, పార్టీలో కురువృద్ధుడిగా పేరుగాంచిన మన్మోహన్ సింగ్ తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో, ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి నేడు మన్మోహన్ నివాసానికి వచ్చారు. మన్మోహన్ సింగ్ పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట తనయుడు రాహుల్ గాంధీ ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలో అశ్విని ఆసుపత్రి వైద్యులు శుక్రవారం వైద్య శిబిరాన్ని చేపట్టారు. ఈ వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 88 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ జి. అభినయ్ ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసోల్ల పద్మ దుర్గారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీని నిలబెట్టుకోవాలి

**: నాగిర్తి గోపి**



రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : రాజాపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల నిరసన కార్యక్రమాలలో భాగముగా నర్సాపురం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి తీరా ప్రభుత్వం ఏర్పాటు చేశాక హామీలను అన్నిటిని తుంగలో తొక్కి కాలయాపన చేస్తున్నారన్నారు . టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులు వెచ్చించి గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు తీవ్రంగా కష్టపడితే. అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న బిల్లును చెల్లిస్తా అని చెప్పి మాట తప్పిన రేవంత్ ప్రభుత్వానికి ఓ మహాత్మా గాంధీ రేవంత్ రెడ్డి కి పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని మహాత్మా గాంధీ ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బూరుగు భాగ్యమ్మ మానవత్ దేవి రాములు నాయక్, పంబ కర్ణాకర్ ఈ కార్యక్రమానికి సంఘీభావంగా మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సంధిలా భాస్కర్ గౌడ్, ఎమ్మ భాస్కర్, బెదద వీరేశం, ఉప్పలయ్య గౌడ్, గజ్జల రాజు, పంజాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

*** సట్టు తిరుమలేష్**



రాజపేట, ప్రజాస్ఫూర్తి : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక శాస్త్రవేత్తగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా దేశానికి విశేష సేవలు అందించారని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం రాజపేటలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు ప్రధానిగా చెరగని ముద్ర వేసుకొని అందరి మన్నలను పొంది ఆర్థిక తత్వవేత్తగా గుర్తింపు పొంది ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చిన గొప్ప దూరదృష్టి కలిగిన నేతను కోల్పోవడం నిజంగా దురదృష్టకరమన్నారు. భారతదేశంలో విశిష్ట వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగొని ఉప్పలయ్య, రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం, నర్సాపురం మాజీ సర్పంచి నాగిర్తి గోపి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సందెల వెంకటేష్,గజ్జల రాజు, రాములు నాయక్, బూర్గు భాగ్యమ్మ, ఏమ్మా భాస్కర్, పంప కరుణాకర్ పంజాల వెంకటేష్, పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా శుక్రవారం కూకట్ పల్లి సర్కిల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో టి.సంతోష్, యండి.చున్నుపాషా, టి.వినయ్, స్వరూప, టి.సచిన్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

*** సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు హెచ్చరిక**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: నేడు , రేపు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె జరుగుతున్న నేపథ్యంలో లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ వర్కర్ల నిరసన దీక్షను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు ప్రారంభించి మాట్లాడటం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీలో సుమారు 60 వేల మంది పైచిలుకు గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్ ,హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లుగా, ఆఫీసు నిర్వహణ తదితర కేటగిరిలో పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మధు డిమాండ్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీలో చర్చించాలన్నారు. వారు చేస్తున్న పని ఆధారంగా పర్మనెంట్ చేసి వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి బకాయిలు పడ్డ వేతనాలని చెల్లించాలని అన్నారు . జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా జీతాలు తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు, రేపు జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనియన్లు జాయింట్ యాక్షన్ గా ఏర్పడి పోరాటం కొనసాగిస్తున్నాయని కార్మికుల పక్షాన యూనియన్లు అన్నీ కలిసి పోరాటానికి సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, కమిటీ సభ్యులు భూక్య రమేష్, జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, గ్రామపంచాయతీ కార్మికులు రాంబాబు, ఏసోబు, ప్రదీప్, సుబ్బారావు, ఆదిలక్ష్మి, లాల్ సింగ్ ,నరేష్, మోహన్, బొల్లెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని కొత్తగూడెం డీఎస్పీ తనిఖీ



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని చుంచుపల్లి సర్కిల్ కార్యాలయం ను శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తనిఖీ చేసారు. సర్కిల్ కార్యాలయం ఆవరణలో మొదటగా మొక్కని నాటారు.సర్కిల్ కార్యాలయం లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ గ్రేవ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.సర్కిల్ ఆఫీస్ పరిధిలోని అన్నీ గ్రామాలకు గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ,ఈ సాక్ష్య అప్లికేషన్ ఉపయోగించే విధానం, సీసీటీఎన్ఎస్, కోర్టు డ్యూటీ,పెండింగ్ సమన్లు,వారెంట్లు మొదలుగు వాటిని తనిఖీ చేశారు. సిబ్బంది అందరికీ నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని పనిచేయాలని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు దర్యాప్తు జరుగుతున్న తీరు గంజాయి సైబర్ నేరాలు దర్యాప్తు తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను డిఎస్పి పరిశీలించారు. చుంచుపల్లి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డీఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయముతో మరింత శ్రమించడంతోపాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితులలోను వదలొద్దని సర్కిల్ ఆఫీస్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఏం జరుగుతుందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతోపాటు ముందస్తు సమాచార సేకరణ అవసరమని క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలని డిఎస్పి తెలిపారు. త్వరలో గ్రామపంచాయతీ ఎలక్షన్లు ఉన్నందువలన ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలలో ఉన్న రౌడీలు , సస్పెక్ట్ లను, గుర్తించి ముందస్తు సమాచారం సేకరించి రాబోవు ఎలక్షన్లకు తయారీగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్. వెంకటేశ్వర్లు , సర్కిల్ ఎస్సైలు రమణారెడ్డి, రవికుమార్, రమాదేవి ట్రైనీ ఎస్సై అఖిల, సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : భారతమాత ముద్దబిడ్డ, ఆర్థిక సంస్కరణవేత్త మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాలమరణానికి చింతిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఆయన చిత్రపటానికి టి పి సి సి కార్యదర్శి గాలి బాలాజీ పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్బిఐ డైరెక్టర్ గా, ఆర్బిఐ గవర్నర్ గా,ఆర్థిక శాఖ కార్యదర్శి గా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకునిగా, భారత దేశం ప్రధానమంత్రి గా కష్టకాలం లో ఈ దేశాన్ని ఆర్థిక మంధ్యం నుండి ఆర్థిక అభివృద్ధివైపు పరుగులు పెట్టించిన మార్గదర్శకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, సాంబశివరావు, వెంకటేశ్వర్ రావు , రాజేష్ గౌడ్, పి అర్ నాయుడు, మణి గౌడ్, లడ్డు సాయి, 114 యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భార్గవ్, శివ, షణ్ముఖ సాయి, అంజి, ప్రసాద్ టీజీఆర్టీసి డ్రైవర్స్, కండక్టర్స్, కంట్రోలర్స్ స్వచ్చందంగా పాల్గొని మహనీయునికి నివాళులు అర్పించారు.

## ఘనంగా శ్రీహరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కాప్రా డివిజన్ సాయిరాం నగర్ సాయిబాబా నగర్ లోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శ్రీ సాయి సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గణపతి హోమం, కలిశాభిషేకము, కోటి తులసి అర్చన,పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు పరిసర ప్రాంతం అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది తదుపరి 2000 మందికి అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి,జాయింట్ కోశాధికారి ప్రసాద్, సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య, సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, షేర్ మణెమ్మ, రజనీకాంత్ రెడ్డి, సీతారామరెడ్డి, నవీన్ గౌడ్,బంక వెంకటేష్ వివిధ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకం అవనతం



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. దీనిలో భాగంగా సి ఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు అని అన్నారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దాని ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం అని తెలియజేశారు .

## భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది

*** ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు.భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ శుక్రవారం డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి, మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ చైర్మన్ గా విశిష్ట సేవలందించిన మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో కొత్త సంస్కరణలతో మన ఆర్థిక వ్యవస్థను ఉన్నత శిఖరాలను చేర్చారని గుర్తు చేశారు. వారి మరణం పట్ల సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, సీ.హెచ్.భాస్కర్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, యాదగిరి, అగ్రవాసు, నాగేష్ గౌడ్, పోశెట్టిగౌడ్, నరసింహులు, రవీందర్, మహేష్, సంతోష్ బిరాదర్, ఉమేష్, బషీర్, ఖలీమ్, జనార్దన్, నాగభూషణం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**- కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. 1991లో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణలు చేసి గొప్ప పేరు సంపాదించారని గుర్తు చేశారు. 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. మన్మోహన్ సింగ్ మరణం బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

*** సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. భారత దేశ మాజీ ప్రధాని ఆర్థిక నిపుణులు మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి సిపిఐ,ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ఆర్థిక నష్టాలో ఉన్నపుడు ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. యూ పి ఏ హయాంలో సుమారు 3 కోట్ల రైతులకు ఉపయోగపడేలా రైతు రుణమాఫీ దేశవ్యాప్తంగా అమలుచేసిన గొప్ప వ్యక్తని అన్నారు. గ్రామీణ రైతులకు 100 రోజుల గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ప్రజలకు ఆర్థిక స్వావలాంబన కల్పించి,ప్రజలకు సమాచార హక్కు , విద్య హక్కు చట్టం, ప్రధానిగా ఉన్నన్ని రోజులు ఒక రూపాయి మాత్రమే జీతం తీసుకొన్న గొప్ప వ్యక్తని అలాంటి వారిని కోల్పోవడం యావత్తు భారత దేశానికి నష్టామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు హరినాథ్, సహాయ కార్యదర్శి దుర్గయ్య, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు అరవింద్,శివ,భువన్, మధు, సీనియర్ జర్నలిస్టు రామస్వామి,ఆర్ పి కాలనీ అధ్యక్షుడు భాస్కర్,ఇమామ్, ప్రభాకర్,శాంతమ్మ లు పాల్గొన్నారు.

అకారణంగా పోలీసులు కొట్టారు..

# నిమ్స్ అత్యవసర విభాగం వద్ద సిబ్బంది ఆందోళన



పంజాగుట్ట: హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ అత్యవసర విభాగం వద్ద సిబ్బంది ఆందోళనకు దిగారు. నిమ్స్ వర్కర్‌ను పంజాగుట్ట పోలీసులు కొట్టడాన్ని నిరసిస్తూ.. సిబ్బంది ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. గురువారం ఓ రోగి .. ఎంఆర్ఐ స్కానింగ్ కోసం నిమ్స్‌కు వచ్చారు. ఈ క్రమంలో స్కానింగ్ పూర్తయిన తర్వాత చూడగా... రోగి బంగారు గొలుసు కనిపించలేదు. దీంతో అతను.. విధుల్లో ఉన్న వర్కర్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణలో భాగంగా నిమ్స్ వర్కర్‌ను పంజాగుట్ట పోలీసులు కొట్టారని ఇతర సిబ్బంది ఆరోపించారు. చివరకు ఆ బంగారు గొలుసు రోగి వద్దే లభించింది. దీంతో పూర్తిగా నిర్ధరణకు రాకుండానే దొంగతనం పేరుతో వర్కర్‌ను పోలీసులు కొట్టారని అత్యవసర విభాగం వద్ద సిబ్బంది నిరసనకు దిగారు.

# మితిమీరిన వేగం.. ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు దుర్మరణం

హైదరాబాద్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోరబండకు చెందిన ఆకాన్ష్, రఘుబాబు అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్ వెళ్తుండగా.. మాదాపూర్ 100 ఫీట్ రోడ్‌లోని పర్వత్ నగర్ చౌరస్తా సమీపంలో బుల్లెట్ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలిలోనే ఒకరు మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందినట్టు మాదాపూర్ పోలీసులు తెలిపారు. బైక్ నడిపిన యువకుడు మద్యం మత్తులో ఉన్నాడని, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# ఇజిఎఫ్ రాష్ట్ర మహిళా విభాగం ప్రధానకార్యదర్శిగా కుర్ర సావిత్రి



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ (ఇజిఎఫ్) తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ముస్తాబాద్ మండల గూడెం గ్రామానికి చెందిన కుర్ర సావిత్రి నియమితులయ్యారు. ఈ మేరకు ఇజిఎఫ్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు కండెల ఆంజనేయులు తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా కుర్ర సావిత్రిని నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జాతి సంక్షేమం కోసం పని చేస్తున్న ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ ఒక ప్రతిష్టాత్మక సంస్థని, విద్య, ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధి వంటి రంగాలలో ఎరుకల సమాజానికి సేవలు అందించాలని, సంఘం భవిష్యత్తులో ఎరుకల సంస్కృతిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని ఈ సందర్భంగా కుర్ర సావిత్రికి ఆంజనేయులు సూచించారు. అనంతరం కుర్ర సావిత్రి మాట్లాడుతూ ఎరుకల జాతి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ చేపట్టే కార్యక్రమాల్లో ముందుండి విజయవంతం చేస్తానని అన్నారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి తనను రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కండెల ఆంజనేయులుకు, కుల బాంధవులకు కుర్ర సావిత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశం గొప్ప నాయకుణ్ణి కోల్పోయింది

*** టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటని టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు అన్నారు. విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ సంతాప సభఃలో పాల్గొన్న ఆయన మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు. భౌతికంగా వారు మనకు దూరమైన, ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు, చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటాయాన్నారు. ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర త్రివేది, రైల్వే బోర్డ్ మెంబెర్, కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కార్పొరేట్ ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాలిశెట్టి సుందర్ రాజ్, క్లాసిక్ బ్యాండ్ రమణ, సుందర్ లాల్ కోరి, బాల పాసి, దాసోజు కనకరాజు, కున్సోత్ కిషన్, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఓబీసీ కసబోయిన భద్రం, వెంకట్ యాదవ్, మధుసూదన్ (చిన్ని) రవి, జానీభాయ్, అక్బర్, నాగేశ్వరావు, గణేష్, రామకృష్ణ, జల్లి కిరణ్, కుమార్, నాగార్జున్, శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

*** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



యాదాద్రి భువనగిరి, (ప్రజాస్ఫూర్తి) : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు ఆయన. కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్ ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, మాజీ సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, నాయకులు ఎలగల రాజయ్య, బాలు యాదవ్, దొంకని వెంకటేష్ ,గడ్డమీది నిఖిల్, ఎలగల వెంకటేశ్వర్లు, పసుల సత్యనారాయణ, మోహన్ బాబు, సముద్రాల వెంకటేష్ ,పాముల రాజు గౌడ్ ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ మరణం దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది

*** పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి చంద్రారెడ్డి**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి చంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెంబర్ 3 లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రముఖ ఆర్థిక వేత్త, దేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడు ఆయన అని పేర్కొన్నారు. తన జ్ఞానం ,భారతదేశ ఆర్థిక అభివృద్ధికి చేసిన అమూల్యమైన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.భగవంతు రెడ్డి, కె.వి. రాజు, పి. ధర్మారావు.ఎమ్. అనంతరాములు, మారెళ్ళ శ్రీనివాస్, వనం ఆంజనేయులు, గుజ్జల శ్రీనివాస్ రెడ్డి, జి.బి. కన్నారావు, ఎస్. చంద్రయ్య, తాటి.కిరణ్, బి.ఎల్లారెడ్డి, ఎం కనక రెడ్డి, సుదర్శన్ పద్మశాలి, జి.వసంత రెడ్డి, యాదగిరి మేస్త్రి , శరత్ రెడ్డి, కే. సత్యనారాయణ ,డి.తిరుపతిరెడ్డి , జాల శంకర్ రెడ్డి,రహీం, అరుణ్ కుమార్, వీరన్న, జగన్, జగదీశ్వర్, శ్రీకాంత్ రెడ్డి, ముకుంద రెడ్డి , శేఖర్, నారాయణ , సాగర్, ప్రభావతి , లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమం సమయంలో

# మన్మోహన్ సింగ్ అందించిన సహకారం మరువలేనిది

*** తెలంగాణ ఏర్పాటు వరకు మన్మోహన్ విశేష సహకారం అందించారన్న కేసీఆర్**

*** తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్న కేసీఆర్**

*** ఆర్థిక సంస్కరణల రూపకర్తగా అద్భుతమైన సేవలు అందించారని కితాబు**



తెలంగాణ ఉద్యమం సమయం నుంచి రాష్ట్రం ఏర్పాటు వరకు మన్మోహన్ సింగ్ అందించిన సహకారాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపోదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. భారత్‌లో ఆర్థిక సంస్కరణల రూపకర్తగా మన్మోహన్ సింగ్ దేశానికి అద్భుతమైన సేవలు అందించారని ప్రశంసించారు. మన్మోహన్ సింగ్‌తో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. తెలంగాణ కోసం తాము ఉద్యమించిన సమయంలో ప్రతి సందర్భంలోనూ ఆయన మనోధైర్యాన్ని నింపారని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ఏర్పాటయిందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్నారు. ఆయనకు బీఆర్ఎస్ తరఫున ఘననివాళి అర్పిస్తున్నామన్నారు మన్మోహన్ అంత్యక్రియలకు హాజరుకావా లంటూ కేటీఆర్‌ను, ఎంపీలను కేసీఆర్ ఆదేశించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



దమ్మపేట, ప్రజాస్ఫూర్తి : భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో దమ్మపేట మండలంలోని గుండుగులపల్లి క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓ మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయిందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.వారి హయాంలోనే పేద గిరిజనుల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారన్నారు ప్రధానంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చి చరిత్రలో నిలిచారని అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర

*** బాలానగర్ సీఐ నర్సింహ రాజు**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని బాలనగర్ సీఐ నర్సింహ రాజు అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గిరినగర్ లో స్థానిక బస్తి వాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కేంద్రాన్ని శుక్రవారం మాజీ కౌన్సిలర్లు వంగాల చంద్రమ్మ, పి.నరసయ్య తో కలిసి సీఐ నర్సింహ రాజు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన బస్తి వాసులను అభినందించారు. ఒక్క సీసీ కెమెరా నిఘా వేయి కళ్ళతో సమానమని పేర్కొన్నారు. ప్రజలతో భాగస్వామిమై ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని కోరారు.. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి అనుమానం వచ్చిన తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై.సరిత, ఆలయ కమిటీ అధ్యక్షులు డి. యాదగిరి, ప్రధాన కార్యదర్శి జి. సంతోష్, ఉపాధ్యక్షులు వంగాల శ్రీనివాస్, సలహాదారులు టీ.మల్లేష్ ముదిరాజ్ , డి.అంజయ్య, పి. విజయ ప్రకాష్, పి.భరత్, స్థానిక నాయకులు పోచయ్య, రమ్మీ గౌడ్, నయీమ్, శ్రీకాంత్, అయూబ్, అఫ్జల్, అశోక్, బొంబాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హోమియోపతితో కీళ్ల నొప్పులను నియంత్రణలో ఉంచడం

JOINT PAIN WITH HOMEOPATHY

***2019లో, 40 ఏళ్ల వయసులో ఉన్న ప్రియా ప్రకాష్‌కు తీవ్రమైన మోకాలి నొప్పి రాక మొదలైంది. కూర్చోవడం మరియు మెట్లు ఎక్కడం వంటి రోజువారీ కార్యకలాపాలు కూడా నొప్పిని కలిగించాయి.***



వ్యక్తిగత మందులు మరియు ఆహారం అలాగే జీవనశైలిలో మార్పులతో ఆస్టియో ఆర్థరైటిస్ పురోగతిని మందగింపవచ్చు అని హోమియో వైద్యులు అంటున్నారు.

2019లో, 40 ఏళ్ల వయసులో ఉన్న ప్రియా ప్రకాష్‌కు తీవ్రమైన మోకాలి నొప్పి రాక మొదలైంది. కూర్చోవడం మరియు మెట్లు ఎక్కడం వంటి రోజువారీ కార్యకలాపాలు కూడా నొప్పిని కలిగించాయి. ఆమె మోకాళ్ళను వంచలేక కూర్చున్న స్థానం నుండి నిలబడటం ఒక బాధకరమైన విషయంగా మారింది. ఆమె పెరిమెనోపాజ్‌లో కూడా ఉంది (ఋతుస్రావం పూర్తిగా ఆగిపోయే ముందు హార్మోన్ల స్థాయిలు మారడం ప్రారంభమయ్యే పరివర్తన సమయం).

ఆమె మోకాళ్ల ఎక్స్‌రేలో ఆమెకు ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు తేలింది. ఆమె ఫిజీషియన్ వ్యాయామాలు మరియు కొన్ని నొప్పి మందులను సూచించాడు, ఇది దీర్ఘకాలంలో సహాయపడలేదు. నొప్పి కొనసాగినప్పుడు, ఆమె హోమియోపతి వైద్యుని సహాయాన్ని కోరింది, ఆమె వివరణాత్మక చరిత్రను తీసుకున్న తర్వాత ఔషధాలను సూచించారు, జీవనశైలి మరియు ఆహార మార్పులను సూచించారు.

రెండు నెలల సాధారణ చికిత్స తరువాత, ప్రకాష్ నొప్పి తగ్గింది. "మందులు మరియు ఇతర జీవనశైలి మార్పులు నా నొప్పిని నియంత్రించడంలో నాకు చాలా సహాయపడ్డాయి. నేను ఇప్పుడు చాలా బాగున్నాను," అని ఆమె నివేదించారు.

*** ఆస్టియో ఆర్థరైటిస్ అంటే ఏమిటి**

ఆస్టియో ఆర్థరైటిస్ అనేది కీళ్లను ప్రభావితం చేసే ఒక పరిస్థితి. రక్షిత మృదులాస్థి అని పిలువబడే ఎముకల మధ్య కుషన్ వాటిని ఒకదానికొకటి రుద్దకుండా నిరోధిస్తుంది మరియు మృదువైన గ్లైడింగ్ కదలికలకు సహాయపడుతుంది. అయినప్పటికీ, వయస్సు పెరిగే కొద్దీ, ఈ కుషన్ క్షీణిస్తుంది, దీని వలన ఎముకలు ఒకదానికొకటి రాసుకుంటాయి.

బెంగుళూరులోని చిరంతన హోమియో కేర్‌లోని కన్సల్టెంట్ డాక్టర్ షాలినీ మూర్తి ఇలా వివరించారు, "ఈ పరిస్థితి నొప్పి, దృఢత్వం, వాపు మరియు వశ్యత మరియు కదలికలో ఇబ్బంది వంటి లక్షణాలకు దారి తీస్తుంది."

జన్యుశాస్త్రం, ఊబకాయం మరియు కీళ్లకు గాయం ఇవన్నీ పరిస్థితిని ప్రేరేపించగలవు, అని మూర్తి వివరించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, USA ప్రకారం, పురుషుల కంటే స్త్రీలు ఆస్టియో ఆర్థరైటిస్ బారిన పడే అవకాశం ఎక్కువ ఉంది, ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వారు. అయితే, ఈ పరిస్థితి ఏ వయస్సు వారినైనా ప్రభావితం చేయవచ్చు.

ఫ్రాంటియర్స్ జర్నల్‌లో ప్రచురించబడిన 2022 అధ్యయనం ప్రకారం, మెనోపాజ్ సమయంలో హార్మోన్ల స్థాయిలు క్షీణించడం ఆస్టియో ఆర్థరైటిస్ యొక్క మరొక ప్రమాద కారకం.

*** హోమియోపతి ఎలా సహాయపడుతుంది**

న్యూ ఢిల్లీలోని అరోరాస్ హోమియోపతి క్లినిక్ కన్సల్టెంట్ డాక్టర్ సౌరవ్ అరోరా మాట్లాడుతూ, "హోమియోపతి వివరణాత్మక చరిత్రను తీసుకున్న తర్వాత వ్యక్తిగత నిర్వహణ ప్రణాళికను అందిస్తుంది. ఆస్టియో ఆర్థరైటిస్‌లో, మందులతో పాటు తగిన ఆహారం మరియు జీవనశైలి మార్పులను సూచించడానికి కారణాన్ని అర్థం చేసుకోవడం కీలకం."అన్నారు.

ఊబకాయం అనేది ఆస్టియో ఆర్థరైటిస్ సంభవించడం మరియు తీవ్రతరం కావడం రెండింటితో ముడిపడి ఉన్నందున, పరిస్థితిని నివారించడానికి లేదా నిర్వహించడానికి వ్యాయామాలను జోడించడం చాలా ముఖ్యం అని, డాక్టర్ మూర్తి అన్నారు. వ్యక్తికే ప్రత్యేకించిన ప్రణాళిక నొప్పిని గణనీయంగా తగ్గించడంలో మరియు పరిస్థితి యొక్క పురోగతిని తగ్గించుటలో సహాయపడుతుంది. నిర్వహణ యొక్క ఫలితం కూడా పరిస్థితి యొక్క దశపై ఆధారపడి ఉంటుంది. ప్రారంభ రోగ నిర్ధారణ చాలా వరకు జీవన నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని డాక్టర్ అరోరా అంటున్నారు. పోషకాహార లోపాలను పరిష్క రించడం కూడా లక్షణాలతో సహాయ పడుతుంది.



## నిపుణుల నుండి చిట్కాలు

* స్ట్రెచింగ్ మరియు తక్కువ ప్రభావం గల ఏరోబిక్ వ్యాయామాలు సహాయపడతాయి. దృఢమైన కండరాలు కీళ్లకు మెరుగ్గా మద్దతునిస్తాయి కాబట్టి రొటీన్‌కు బలపరిచే వ్యాయామాలను జోడించడం కూడా చాలా ముఖ్యం. వ్యక్తిగత వ్యాయామం కోసం ఫిజియోథెరపిస్ట్‌ని సంప్రదించవచ్చు.
* బరువును నిర్వహించడానికి ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఆకు కూరలు, వెల్లుల్లి, నట్స్ మరియు ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న ఆహారాన్ని తినడం వల్ల లక్షణాల తీవ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది.
* పునరావృతమయ్యే ఉమ్మడి కదలికలు మరియు అధిక స్థాయి ప్రభావంతో కూడిన కార్యకలాపాలు ఆస్టియో ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. అందువల్ల విరామం తీసుకోవడం ముఖ్యం.
* అధిక ఒత్తిడి కండరాలను బిగించి, ఆస్టియో ఆర్థరైటిస్ లక్షణాలను మరింత దిగజార్చుతుంది. అందువల్ల, యోగా మరియు ధ్యానం వంటి ఒత్తిడిని తగ్గించే కార్యకలాపాలను చేర్చడం చాలా ముఖ్యం. సున్నితమైన కదలికల క్రమం అయిన తాయ్ చి, శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా సహాయపడుతుంది.
* హాట్ కంప్రెస్‌ల నుండి వచ్చే వేడి కండరాలు మరియు కీళ్లను సడలిం చడం ద్వారా నొప్పిని తగ్గించ డంలో సహాయపడుతుంది. కొందరికి కోల్డ్ కంప్రెస్‌లు సహాయపడవచ్చు. అందువల్ల, ఏ రకమైన కంప్రెస్ ఉపయోగించాలో వైద్యుని సలహా తీసుకోవడం ఉత్తమం.
* మసాజ్ థెరపీ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని ఒక అధ్యయనం సూచిస్తుంది. హోమియోపతి నిపుణులు కూడా వారి వ్యక్తిగత నిర్వహణ ప్రణాళికలో ఔషధ నూనెలను ఉపయోగించాలని సిఫార్సు చేస్తున్నారు.
* క్రమం తప్పకుండా సూర్యరశ్మి తాకడం ద్వారా విటమిన్ డి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది మరియు ఆస్టియో ఆర్థరైటిస్ పురోగతిని నిరోధించవచ్చు.
* ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి, ఎందుకంటే అవి లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి.
* తగినంత నిద్ర లేకపోవడం వల్ల మోకాలి కీళ్ల నొప్పులతో సంబంధం ఉందని అధ్యయనాలు సూచిస్తున్నందున ఎనిమిది నిరంతరాయ గంటల నాణ్యమైన నిద్ర సిఫార్సు చేయబడింది.



# షుగర్ పేషెంట్లు పండ్లు తినొచ్చా?

పండ్లలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తిన్నప్పుడు గ్లూకోజ్ అనే షుగర్‌గా కార్బ్స్ మారతాయి. కొన్ని పండ్లలో షుగర్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇవి తిన్నప్పుడు అది రక్తంలోకి చేరి.. బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగేందుకు కారణం కావొచ్చు. అందుకే డయాబెటిస్ ఉన్న వారు ఎక్కువగా పండ్లు తినొచ్చా లేదా అనే సందేహం ఉంటుంది.



## పండ్లతో పాటు ఇవి కూడా..

పండ్లు తినడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ కాస్త పెరుగుతాయి. ఫైబర్ ఈ ప్రక్రియను తగ్గించడంలో సహకరించినా.. కాస్త షుగర్ స్థాయి అధికమయ్యే అవకాశం ఉంటుంది. హెల్దీ ఫ్యాట్స్ లేదా ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలతో పండ్లను డయాబెటిస్ ఉన్న వారు తినవచ్చని సుబ్రతా దాస్ తెలిపారు.

"డయాబెటిస్ లేదా ఇన్సులిన్ రెసిస్టెంట్స్ ఉన్న వారిపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్న ఫుడ్స్ తిన్నాక ఇలా జరుగుతుంది. అయితే, హెల్దీ ఫ్యాట్స్ లేదా ప్రొటీన్ ఎక్కువగా ఉన్న ఆహారాలతో కలిపి పండ్లను తినడం వల్ల గ్లైసెమిక్ రెస్పాన్స్ తగ్గుతుంది. దీంతో బ్లడ్ షుగర్ లెవెల్స్ తక్కువగా ఉంటాయి. బ్లడ్ షుగర్ తటస్థంగా ఉండడం ఎక్కువగా ఫ్యాట్, ప్రొటీన్‌పై ఆధారపడి ఉంటుంది. బ్లడ్ షుగర్ స్థాయిలు స్థిరంగా ఉండేలా ప్రొటీన్ చేయగలదు. కార్బోహైడ్రేట్ల ప్రక్రియను ఫ్యాట్ నెమ్మదయ్యేలా చేస్తుంది" అని సుబ్రదా దాస్ పేర్కొన్నారు. బాదం, ఆక్రోటు లాంటి నట్స్, సీడ్స్, పప్పు ధాన్యాలు, యగర్ట్, కోడిగుడ్లు, ఫ్యాటీ ఫిష్ లాంటి ఆహారాల్లో హెల్దీ ఫ్యాట్స్, ప్రొటీన్ ఎక్కువగా ఉంటాయి.

## హెల్దీ ఫ్యాట్స్ ఉన్న ఫుడ్స్ మేలు

ఆరోగ్యకరమైన ఫ్యాట్స్ ఉండే ఆహారాలు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. "నట్స్, అవకాడో, కోడిగుడ్డు సొన, ఆలివ్ ఆయిల్ లాంటి వాటిలో హెల్దీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల గుండె పనితీరు మెరుగవుతుంది. ఇవి తింటే ఎక్కువసేపు ఎనర్జీ ఉంటుంది. శరీరంలో నేచురల్ హార్మోన్ కోర్టిసాల్ ఉదయం ఎక్కువగా ఉంటుంది. అప్పుడు ఈ హెల్దీ ఫ్యాట్స్ ప్రయోజనకరంగా ఉంటాయి. ఇవి తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. కార్బ్స్ కాకుండా ఉదయం ఫ్యాట్స్ తీసుకుంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉండేందుకు సహకరిస్తాయి. కార్బ్స్ ఎక్కువగా తీసుకుంటే ఆ లెవెల్స్ ఎక్కువవుతాయి. అందుకే డయాబెటిస్ ఉన్న వారు హెల్దీ ఫ్యాట్స్ ఉన్న ఫుడ్స్ తినడం చాలా ముఖ్యం" అని డాక్టర్ సుబ్రతా దాస్ చెప్పారు.

శరీరంలో ఇన్సులిన్ రెసిస్టెంట్‌ను, విటమిన్లు శోషించుకునే గుణాలను హెల్దీ ఫ్యాట్స్ మెరుగుపరుస్తాయని సుబ్రతా దాస్ వెల్లడించారు. పేగుల ఆరోగ్యానికి, రోగ నిరోధక శక్తికి కూడా మేలు చేస్తాయని చెప్పారు. నెయ్యి, వెన్న, కొబ్బరి నూనె, అవకాడో ఆయిల్‌లోనూ హెల్దీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయన్నారు. నట్స్, నట్స్ బటర్ కూడా ఆహారంలో తీసుకోవచ్చని చెప్పారు. ఫ్రైడ్ ఫుడ్స్, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే బ్రెడ్, పాస్తా, పిజ్జా లాంటివి తినకూడదని తెలిపారు.



# చలికాలంలో ఈ నూనె వాడండి



చలికాలం అతిత్వరలో వచ్చేస్తోంది. ఇప్పటికే కాస్త చలి మొదలైంది. ఈ కాలంలో వాతావరణం చల్లగా మారిపోతుంది. దీనివల్ల చర్మ సమస్యలు ఎక్కువగా ఎదురవుతాయి. చర్మం పొడిబారడమే కాకుండా మరిన్ని ఇబ్బందులు వస్తాయి. అయితే, ఈ కాలంలో బాదం నూనె (ఆల్మండ్ నూనె) చాలా ఉపయోగపడుతుంది. అందుకే చలికాలం రాకముందే ఈ నూనెను తెచ్చిపెట్టుకోండి. చర్మానికి బాదం నూనె ఏ ప్రయోజనాలు కల్పిస్తోందో ఇక్కడ తెలుసుకోండి.

## చర్మం పొడిబారకుండా..

## మెరుపు ఉండేలా

బాదం నూనె చర్మానికి తేమను అందజేస్తుంది. చలికాలంలో చర్మాన్ని పొడిబారకుండా చేయగలదు. నిద్రపోయే ముందు చర్మానికి బాదం నూనె రాసుకోండి. ఈ నూనెలో ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. దీంతో తేమను లాక్ చేసి ఉంచుతుంది. చర్మం పొడిబారదు. చర్మం మెరుపుతో ఉంటుంది. రెండు చేతుల్లో బాదం నూనె వేసుకొని కాస్త రుద్ది ముఖానికి పూసుకోవాలి.

## కళ్ల కింద వలయాలకు..

కళ్ల కింద నల్లటి వలయాల్లా ఉండే డార్క్ సర్కిల్స్ సమస్యను ఆల్మండ్ ఆయిల్ తగ్గించదలదు. మీరు నిద్రించే ముందు ప్రతీ రోజు కళ్లు కింద ఈ నూనెను రాసుకోండి. రెండు వారాల్లోనే ఫలితం కనిపించే అవకాశం ఉంటుంది.

## ట్యాన్ తగ్గేందుకు ఇలా..

చర్మంపై కమిలినట్టుగా నల్లగా ఏర్పడే ట్యాన్ తగ్గేందుకు కూడా బాదం నూనె ఉపయోగపడుతుంది. సమాన మోతాదులో కొన్ని చుక్కల బాదం నూనె, నిమ్మ రసం, కాస్త తేనెను కలుపుకోవాలి. ఆ మిశ్రమాన్ని ట్యాన్ ఏర్పడిన చోట పూయాలి. కొన్ని రోజుల్లోనే దీని సానుకూల ప్రభావాన్ని చూడొచ్చు.

## మడమ పగుళ్లకు కూడా..

మడమ పగుళ్లకు కూడా బాదం నూనె వాడొచ్చు. పగిలిన మడమలకు ఈ నూనె రాత్రి వేళ రాయాలి. రాత్రంగా అలాగే వదిలేయాలి. ఉదయాన్నే గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే ఏవైనా ఇన్ఫెక్షన్ ఉంటే తొలగిపోతుంది. స్కిన్ రాషెష్‌కు కూడా ఈ నూనె ఉపయోగించవచ్చు. బాదం నూనెతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.

## స్ట్రెచ్‌మార్క్స్ తగ్గేందుకు..

బాదం నూనెలో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. అందుకే ఈ నూనె స్ట్రెచ్‌మార్క్స్ తగ్గించగలదు. స్ట్రెచ్‌మార్క్స్ ఏర్పడిన చోట కాస్త బాదం నూనె వేసి మసాజ్ చేయాలి. స్నానం చేసిన వెంటనే ఇలా చేయాలి.

## పెదాలకు..

చలికాలంలో పెదాలు పగలడం కూడా సమస్యగా ఉంటుంది. దీనికి కూడా బాదం నూనె ఉపయోగపడుతుంది. పెదాలకు ఈ నూనె రాసుకోవాలి. పెదాలు నల్లగా కాకుండా కూడా ఈ నూనె చేయగలదు. మచ్చలను కూడా తగ్గించగలదు.



# మునక్కాడ చికెన్ కర్రీ.. ఇలా చేసుకోండి

మునక్కాడ, చికెన్ కాంబినేషన్ అదిరిపోతుంది. పైగా వీటిలో పోషకాలు కూడా ఎక్కువ. ఇక ఈ రెండింటినీ కలిపి వండితే ఆ రుచి అదిరిపోతుంది. మునక్కాడ చికెన్ కాంబినేషన్లో కర్రీ వండితే ఎవరికైనా ఇట్టే నచ్చేస్తుంది. వేడివేడి అన్నంలో ఈ కూరలోని ఇగురును కలుపుకొని చూడండి. రుచి అదిరిపోతుంది. ఇందులో లేత మునక్కాయలను వాడతాము. కాబట్టి కూరకు ప్రత్యేకమైన రుచి సువాసన వస్తాయి. మునక్కాడ చికెన్ కర్రీ రెసిపీ కూడా చాలా సులువు.

## మునక్కాడ చికెన్ కర్రీ రెసిపీ

మునక్కాడలను కావాల్సిన సైజులో ముక్కలు కోసుకోవాలి శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి ఒక గిన్నెలో వేయాలి. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. నూనె వేడెక్కాక యాలకులు, బిర్యానీ ఆకులు, పచ్చిమిర్చి వేసి వేయించాలి. ఉల్లిపాయలను సన్నగా తరిగి నూనెలో వేసి వేయించాలి. అవి మెత్తగా ఉడికిన తరువాత పసుపు, ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి.

అందులో అల్లం వెల్లుల్లి పేస్టు వేసి బాగా కలుపుకోవాలి. అందులోనే కారం, చికన్ మసాలా వేసి కలుపుకోవాలి. అందులోనే మునక్కాడ ముక్కలు వేసి బాగా కలుపుకోవాలి. అవి అయిదు



నిమిషాలు వేగాక అందులో చికెన్ ముక్కలు వేసి వేయించాలి. అరగ్లాసు నీళ్లు వేసి కలపాలి.మూత పెట్టి పావుగంట సేపు ఉడికించుకోవాలి. ఇది ఇగురులాగా అయ్యాక కొత్తిమీర తరుగు చల్లుకోవాలి. ఈ మునక్కాడ చికెన్ కర్రీని అన్నంతో తిన్నా, చపాతీతో తిన్నా టేస్టీగానే ఉంటుంది.

| కావాల్సిన పదార్థాలు |
| --- |
| మునక్కాయలు - రెండు |
| చికెన్ - అర కిలో |
| టమోటాలు - రెండు |
| ఉల్లిపాయలు - రెండు |
| పచ్చిమిర్చి - నాలుగు |
| చికెన్ మసాలా - రెండు స్పూన్లు |
| కారం పొడి - రెండు స్పూన్లు |
| ఉప్పు - రుచికి సరిపడా |
| పసుపు - పావు స్పూను |
| యాలకులు - రెండు |
| బిర్యానీ ఆకులు - రెండు |
| కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు |



### ఫార్మా హెల్త్ కేర్ స్టాక్స్‌తో లాభాలతో

# ముగిసిన ఈక్విటీ మార్కెట్లు..



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాలతో ముగిశాయి. బీఎస్‌ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 226 పాయింట్ల లబ్ధితో 78,699.07 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 79,043.15 పాయింట్ల గరిష్టం నుంచి 78,699.07 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. మరోవైపు, ఎన్‌ఎస్‌ఈ సూచీ నిఫ్టీ 63 పాయింట్ల లబ్ధితో 23,813.40 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 23,938.85 పాయింట్ల గరిష్ట స్థాయి నుంచి 23,800.60 పాయింట్ల కనిష్ట స్థాయి మధ్య తచ్చాడింది. ఫార్మా, హెల్త్ కేర్, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ స్టాక్స్ కొనుగోళ్లతో ఈక్విటీ మార్కెట్లకు కలిసి వచ్చింది. ఎన్‌ఎస్‌ఈ సూచీ నిఫ్టీ-50లో 29 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎచిర్ మోటార్స్, విప్రో స్టాక్స్ 2.51 శాతం వరకూ లబ్ధి పొందాయి. మరోవైపు హిందాల్కో, కోల్ ఇండియా, ఎస్బీఐ, ఓఎన్జీసీ, టాటా స్టీల్స్ సహా 21 స్టాక్స్ 1.81 శాతం వరకూ నష్టపోయాయి. నిఫ్టీ ఫార్మా 1.30 శాతం వృద్ధి చెందితే నిఫ్టీ ఆటో 0.97, నిఫ్టీ హెల్త్ కేర్ 0.80 శాతం లాభ పడ్డాయి. నిఫ్టీ మెటల్, నిఫ్టీ పీఎస్ యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ నష్టాలతో ముగిశాయి. బీఎస్‌ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్ సర్వ్ లబ్ధి పొందాయి. ఎస్బీఐ, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, జొమాటో, అల్ట్రాటెక్ సిమెంట్ నష్టపోయాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి విలువ మరో 25 పైసలు పతనమై రూ.85.52లకు చేరింది. అంతర్జాతీయంగా బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ 73.37 డాలర్లు పలుకుతున్నది. ఔన్స్ బంగారం 2,639 డాలర్లకు లభిస్తుంది.

## దిగ్గజ వ్యాపారవేత్త ఒసాము సుజుకి కన్నుమూత



**జపాన్:** ప్రముఖ వ్యాపారవేత్త, దిగ్గజ వాహన తయారీ సంస్థ సుజుకి మోటార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఒసాము సుజుకి కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన శుక్రవారం తుది శ్వాస విడిచినట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది. లింఫోమా బ్లడ్ క్యాన్సర్‌తో మరణించినట్లు తెలిపింది.

1930 జనవరి 30న జపాన్‌లోని గెరోలో ఒసాము జన్మించారు. 1958లో షోహెూ సుజుకీని ఆయన వివాహం చేసుకున్నారు. సుజుకీ కుటుంబానికి వారసులు లేకపోవడంతో వివాహం అనంతరం ఆ కంపెనీ పగ్గాలు చేపట్టారు. ఆ కంపెనీకి చెందిన బైక్‌లు, కార్లను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడంలో కీలకపాత్ర పోషించారు. దాదాపు 40 సంవత్సరాలకు పైగా సుజుకి మోటార్ కార్ప్‌కు నాయకత్వం వహించారు. 2021 సంవత్సరంలో ఆయన పదవీ విరమణ ప్రకటించారు. డిసెంబర్ 25న ఆయన క్యాన్సర్‌తో మరణించినట్లు కంపెనీ ఇవాళ ప్రకటించింది.

## మార్కెట్‌లో దుమ్మురేపుతున్న మైలేజ్ ఫ్రెండ్లీ కార్లు..




**న్యూఢిల్లీ:** మారుతి సుజుకి మైలేజ్ పరంగా చాలా మంచి కారు. న్యూ జెనరేషన్ మారుతి సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. దీని మాన్యువల్ గేర్‌బాక్స్ వేరియంట్ 24.8 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ మోడల్ 25.75 కిలో మీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇది 1.2 లీటర్ త్రీ సిలిండర్ జెడ్ సిరీస్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు 5700 ఆర్‌పీఎం వద్ద 80.4 బీహెచ్‌పీ, 4300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

మారుతి సుజుకి మైలేజ్ పరంగా చాలా మంచి కారు. న్యూ జెనరేషన్ మారుతి సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. దీని మాన్యువల్ గేర్‌బాక్స్ వేరియంట్ 24.8 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ మోడల్ 25.75 కిలో మీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇది 1.2 లీటర్ త్రీ సిలిండర్ జెడ్ సిరీస్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు 5700 ఆర్‌పీఎం వద్ద 80.4 బీహెచ్‌పీ, 4300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

హ్యుందాయ్ ఎక్స్‌టర్‌లో 12 కలర్ ఆప్షన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారు ధర రూ. 5.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ కారు మాన్యువల్ పెట్రోల్ వేరియంట్ 19.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 19.2 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

హ్యుందాయ్ ఎక్స్‌టర్‌లో 12 కలర్ ఆప్షన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారు ధర రూ. 5.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ కారు మాన్యువల్ పెట్రోల్ వేరియంట్ 19.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 19.2 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

టాటా టియాగో కారు ధర రూ. 5 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో 6 కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారు మాన్యువల్ వేరియంట్ 20.09 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 19 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇందులో 1.2-లీటర్ ఇంజన్ ఉంది. ఈ కారు 6000 ఆర్‌పీఎం వద్ద 84.8 బీహెచ్‌పీ, 3300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది.

టాటా టియాగో కారు ధర రూ. 5 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో 6 కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారు మాన్యువల్ వేరియంట్ 20.09 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 19 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇందులో 1.2-లీటర్ ఇంజన్ ఉంది. ఈ కారు 6000 ఆర్‌పీఎం వద్ద 84.8 బీహెచ్‌పీ, 3300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది.

మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ నాలుగు వేరియంట్లు, 9 రంగు ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ధర రూ. 5.54 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ మాన్యువల్ వేరియంట్ 23.56 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 24.43 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ నాలుగు వేరియంట్లు, 9 రంగు ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ధర రూ. 5.54 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ మాన్యువల్ వేరియంట్ 23.56 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 24.43 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

రెనాల్ట్ క్విడ్ ధర రూ. 4.69 లక్షలు (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రారంభమవుతోంది. ఇందులో 6 కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారులో 1.0-లీటర్ ఇంజన్ ఉంటుంది. ఈ కారు ఆటోమేటిక్ వేరియంట్ 22.3 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే మాన్యువల్ వేరియంట్ 21.46 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

రెనాల్ట్ క్విడ్ ధర రూ. 4.69 లక్షలు (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రారంభమవుతోంది. ఇందులో 6 కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారులో 1.0-లీటర్ ఇంజన్ ఉంటుంది. ఈ కారు ఆటోమేటిక్ వేరియంట్ 22.3 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే మాన్యువల్ వేరియంట్ 21.46 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

# జైస్వాల్, కోహ్లీ, ఆకాశ్ ఔట్..




### ఇండియా 164/5

**మెల్‌బోర్న్:** మెల్‌బోర్న్ టెస్టు రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. ఆఖరి క్షణాల్లో వరుసగా ఇండియా మూడు వికెట్లను కోల్పోయింది. హాఫ్ సెంచరీ చేసిన జైస్వాల్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 153 రన్స్‌కు రెండు వికెట్లు కోల్పోయి.. స్థిరంగా ఆడుతున్నట్లు కనిపించిన ఇండియా అకస్మాత్తుగా మరో రెండు వికెట్లను చేజార్చుకున్నది. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా పెవిలియన్ బాటపట్టాడు. 13 బంతులు ఆడిన అతను డకౌట్ అయ్యాడు. ప్రస్తుతం పంత్, జడేజా క్రీజ్‌లో ఉన్నారు.

మూడవ వికెట్‌కు కోహ్లీ, జైస్వాల్ మధ్య 102 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. జైస్వాల్ రనౌట్ అయిన కొన్ని బంతుల తేడాలోనే కోహ్లీ ఔటయ్యాడు. జైస్వాల్ 82, కోహ్లీ 36 రన్స్ చేసి నిష్క్రమించారు. నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు. బోలాండ్ అతన్ని ఔట్ చేశాడు. టీ బ్రేక్‌కు ముందు రాహుల్, రోహిత్ ఔటయ్యారు. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 474 రన్స్ స్కోర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి.. ఇండియా 5 వికెట్ల నష్టానికి 164 రన్స్ చేసింది. పంత్ 6, జడేజా 4 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

### జైస్వాల్ 9వ హాఫ్ సెంచరీ

యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ కొట్టాడు. మెల్‌బోర్న్ టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అతను నిలకడగా ఆడుతున్నాడు. టెస్టుల్లో 9వ హాఫ్ సెంచరీ నమోదు చేశాడతను. 81బంతుల్లో జైస్వాల్



అర్ధశతకాన్ని పూర్తి చేశాడు. మూడవ సెషన్‌లో కోహ్లీ, జైస్వాల్ ఆచితూచి ఆడుతున్నారు. కోహ్లీ కూడా నెమ్మదిగా స్కోరింగ్ చేస్తున్నాడు. ఆ ఇద్దరూ మూడో వికెట్‌కు ఇప్పటి వరకు 79 రన్స్ జోడించారు. తాజా సమాచారం ప్రకారం ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 130 రన్స్ చేసింది. జైస్వాల్ 65, కోహ్లీ 30 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

### స్టీవ్ స్మిత్ సెంచరీ.. ఆస్ట్రేలియా 474 ఆలౌట్..

మెల్‌బోర్న్ టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ టెస్టుల్లో 34వ సెంచరీ నమోదు చేశాడు. అతను 140 రన్స్ చేసి ఔటయ్యాడు. స్టీవ్ స్మిత్ ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. అయితే అనూహ్య రీతిలో స్మిత్ ఔటయ్యాడు. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో భారీ షాట్ కొట్టే ప్రయత్నంలో ఔటయ్యాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతను 49 రన్స్ చేశాడు. ఆ ఇద్దరూ ఏడో వికెట్‌కు 112 రన్స్ జోడించారు. రెండో సెషన్ సమయంలో ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఆలౌటైంది. స్టార్క్, లయాన్ కొంత సేపు భారత బౌలర్లను సతాయించారు.

భారత బౌలర్లలో బుమ్రా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. జడేజా మూడు, ఆకాశ్ దీప్ రెండు, సుందర్ ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. చివరి రెండు టెస్టుల్లో లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ.. మెల్‌బోర్న్‌లో ఓపెనర్‌గా రంగంలోకి దిగాడు. కానీ రోహిత్ తొలి ఇన్నింగ్స్‌లో నిరాశపరిచాడు. కేవలం మూడు రన్స్‌కే ఔటయ్యాడు. కమ్మిన్స్ బౌలింగ్‌లో హుక్ షాట్ ఆడబోయి క్యాచ్ ఇచ్చేశాడు. తాజా సమాచారం ప్రకారం ఇండియా 8 ఓవర్లలో వికెట్ నష్టానికి 34 రన్స్ చేసింది.

## మన్మోహన్ సింగ్‌కు
# టీమిండియా ఘన నివాళి..

### నల్ల బ్యాండ్‌లతో బరిలోకి..

**మెల్‌బోర్న్:** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నారు. ప్రస్తుతం మెల్‌బోర్న్‌లో ఉన్న భారత క్రికెట్ జట్టు సైతం మన్మోహన్‌కు నివాళు లర్పించింది.

ఆయన గౌరవార్థం మెల్‌బోర్న్ టెస్ట్‌లో రెండో రోజు టీమ్ ఇండియా ఆటగాళ్లంతా చేతికి నల్లబ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. ఈ మేరకు ఆటగాళ్లు నల్ల బ్యాండ్‌లతో ఉన్న ఫొటోలను బీసీసీఐ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ రెండో రోజు టీమ్ ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. ఓపెనర్ జైస్వాల్ అఫ్ సెంచరీ చేశారు. ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది.




## నాలుగు వికెట్లు తీసినప్పటికీ మెల్‌బోర్న్ టెస్టులో
# బుమ్రా పేరిట అవాంఛిత గణాంకాలు

**టెస్ట్ కెరీర్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 99 పరుగులు సమర్పించుకున్న స్టార్ పేసర్**

**అంతకుముందు నమోదైన 88 పరుగుల రికార్డు బద్దలు**

**టెస్ట్ కెరీర్‌లో మొత్తం 11 సిక్సర్లు కొట్టించుకున్న బుమ్రా**

**ఒక్క మెల్‌బోర్న్ టెస్టులోనే 4 సిక్సర్లు సమర్పించుకున్న వైనం**



**మెల్‌బోర్న్:** బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్‌లోని ఎంసీజీ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరోసారి అదరగొట్టిన విషయం తెలిసిందే. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లలో అత్యధికంగా 4 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. టాప్ వికెట్ టేకర్‌గా నిలిచినప్పటికీ మొత్తం 28.4 ఓవర్లు వేసి 3.50 ఎకానమీతో మొత్తం 99 పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో బుమ్రా పేరిట ఒక అవాంఛిత రికార్డు నమోదయింది. ఒక టెస్ట్ మ్యాచ్ సింగిల్ ఇన్నింగ్స్‌లో బుమ్రా 99 పరుగులు సమర్పించుకోవడం కెరీర్‌లో ఇదే తొలిసారి. అంతకముందు 2020లో వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టులో 88 పరుగులు ఇచ్చాడు. మెల్‌బోర్న్ టెస్టులో మరో 11 పరుగులు ఎక్కువగా సమర్పించుకోవడంతో గత రికార్డు బద్దలైంది.

ఇక మెల్‌బోర్న్ టెస్ట్ మ్యాచ్ వరకు టెస్ట్ కెరీర్ మొత్తం మీద 7 సిక్సర్లు మాత్రమే సమర్పించుకున్న జస్ప్రీత్ బుమ్రా... ఈ ఒక్క మ్యాచ్‌లోనే నాలుగు సిక్సర్లు బాదించుకోవడం విశేషం. గణాంకాల పరంగా బుమ్రాకు చెత్త ప్రదర్శనే అయినప్పటికీ, ఈ మ్యాచ్ లో భారత బౌలర్లలో తాను అత్యుత్తమం కావడం గమనార్హం. కాగా, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన
# భారత మహిళా క్రికెట్ జట్టు

**మూడో వన్డేలో 162 పరుగులకే కుప్పకూలిన వెస్టిండీస్**

**28.2 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించిన భారత జట్టు**

**ఆల్ రౌండర్ ప్రతిభతో అదరగొట్టిన దీప్తి శర్మ**




**వడోదర:** వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేసింది. శుక్రవారం జరిగిన మూడో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ మహిళా జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ముందు కాస్తా తడబడినప్పటికీ 28.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

దీప్తిశర్మ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచింది. 48 బంతుల్లో మూడు ఫోర్లు, 1 సిక్స్‌తో 39 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. 31 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీసింది. మరో బౌలర్ రేణుకా ఠాకూర్ 29 పరుగులు ఇచ్చి 4 పరుగులు చేసింది.

భారత్ తరపున కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 32 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 29 పరుగులతో రాణించారు. చివరలో రిచా ఘోష్ 11 బంతుల్లో 23 పరుగులతో చెలరేగిపోయింది. గత మ్యాచ్‌లో రాణించిన స్మృతి మంధాన, హర్లీన్ డియోల్ మూడో వన్డేలో మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. వెస్టిండీస్‌తో టీ20 సిరీస్ కూడా టీమిండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

## మూడో పాట కోసం
# వెయిటింగ్

విక్టరీ వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లక్కీ గర్ల్ మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ హీరోయిన్లు. ఈ సినిమా మీద ప్రస్తుతం భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు హిట్ కొట్టాయి. దీంతో ప్రేక్షకులు మూడో పాట కోసం వేచి చూస్తున్నారు. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ ఏర్పడింది. 'బ్లాక్‌బస్టర్ పొంగల్' అనే ఎలక్ట్రిఫయింగ్ సాంగ్‌ను రిలీజ్ చేయబోతున్నట్లు ఇప్పటికే ఓ వీడియో ద్వారా మేకర్స్ ఆసక్తిని రేకెత్తించారు. ఇక ఇప్పుడు ఈ సాంగ్‌ను ఎప్పుడు రిలీజ్ చేయబోతున్నారనే విషయంపై క్లారిటీ కూడా ఇచ్చారు. 'బ్లాక్‌బస్టర్ పొంగల్' సాంగ్‌ను డిసెంబర్ 30న రిలీజ్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ తాజాగా ఓ పోస్టర్ రిలీజ్ చేశారు.



# అల్లు అర్జున్ తో నన్ను పోల్చకండి: అమితాబ్



ఇటీవల దేశవ్యాప్తంగా అల్లు అర్జున్ పేరు మారుమోగిపోతున్నది. ఇటు సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వివాదంలో.. అటు పుష్ప 2 రికార్డ్ కలెక్షన్ల లోనూ అల్లు అర్జున్ రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఇప్పటికే అల్లు అర్జున్‌పై పలు సందర్భాల్లో బిగ్ బీ ప్రశంసలు కురిపించగా.. తాజాగా మరోసారి బన్నీ గురించి అమితాబ్ మాట్లాడారు. 15 ఏండ్లుగా 'కౌన్ బనేగా కరోడ్‌పతి' ప్రోగ్రామ్‌కు అమితాబ్ హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ షో 16 సీజన్ రీసెంట్‌గా ప్రసారమవుతోంది. ఈ షో తాజా ఎపిసోడ్‌లో కోల్‌కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా హాజరు అయ్యింది. అయితే షోలో భాగంగా అమితాబ్‌తో మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఇష్టమని తెలిపింది. దీనికి బిగ్ బీ స్పందిస్తూ.. నేను కూడా అల్లు అర్జున్‌కి అభిమానిని. ఆయనతో నన్ను పోల్చవద్దు. ఆయన నటించిన పుష్ప 2 చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా మీరు చూడకపోతే వెంటనే చూసేయండి తాను ఎంతో టాలెంటెడ్ యాక్టర్. తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు అంటే బిగ్ బీ చెప్పుకొచ్చాడు.



# అవార్డుల మూవీ .. హాట్ స్టార్ లో స్ట్రీమింగ్



'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' మూవీకి ఎన్ని అవార్డులు వచ్చాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. విభిన్నమైన కథాంశంతో, కథనంతో పాయల్ కపాడియా ఈ మూవీని తెరకెక్కించారు. ఈ సినిమా కేన్స్ చిత్రోత్సవాల్లో ప్రదర్శితం అవ్వడంతోపాటు 'గ్రాండ్ పిక్స్' అవార్డును సొంతం చేసుకున్నది. అంతేకాక గోల్డెన్ గ్లోబ్ అవార్డులకు సైతం నామినేట్ అయ్యింది. ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీల్లోకి వస్తుందా? అని సినీ ప్రియులు వెయిట్ చేస్తున్నారు. తాజాగా హాట్ స్టార్ గుడ్ న్యూస్ చెప్పింది. జనవరి 3 నుంచి ఈ మూవీ స్ట్రీమింగ్ కానుందని హాట్ స్టార్ ప్రకటించింది. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథే 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. ఇద్దరు కలిసి ఓ బీచ్ టౌన్‌కు రోడ్ ట్రిప్‌నకు వెళ్తారు. ఆ తర్వాత వారి జీవితాలు ఎలా మారాయి? అన్నదే చిత్ర కథాంశం. ఈ మూవీకి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కాయి.

# డూప్ లేకుండా బాలయ్య స్టంట్స్

ఈ వయసులోనూ బాలయ్య బాబు ఎనర్జీ చూసి అంతా షాక్ అవుతుంటారు. అయితే తాజాగా ఆయన డూప్ లేకుండా కొన్ని స్టంట్స్ చేశారు. దీంతో చిత్ర యూనిట్, దర్శకుడు ఆశ్చర్యపోయారట. బాలకృష్ణ నటించిన లేటెస్ట్ మూవీ 'డాకు మహారాజ్' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని సంక్రాంతి కానుకగా రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాను దర్శకుడు బాబీ డైరెక్ట్ చేయగా, పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇక ఈ సినిమాలో బాలయ్య పర్ఫార్మెన్స్ ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయమని మేకర్స్ చెబుతున్నారు. అయితే, ఈ సినిమా కోసం బాలయ్య డెడికేషన్ చూసిన దర్శకుడు బాబీ ఆయనకు క్రాఫ్ట్‌స్‌పై ఉన్న మక్కువకు ఫిదా అయిపోయినట్లు తెలిపాడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని బాబీ వెల్లడించాడు. బాలయ్య ఎమోషనల్ సీన్స్‌లో పండించిన ఎమోషన్.. యాక్షన్ సీన్స్ కోసం ఎలాంటి డూప్ లేకుండా చేసిన స్టంట్స్ ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయమని బాబీ ధీమా వ్యక్తం చేశాడు.

# 'విడాముయర్చి' లిరికల్ సాంగ్ వచ్చేసింది



అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. ఈ సినిమా వచ్చే 2025 సంక్రాంతికి విడుదలవుతున్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన విడాముయర్చి సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ అంచనాలను నెక్స్ట్ లవెల్‌కు తీసుకెళుతూ మేకర్స్ ఈ మూవీ నుంచి 'సవదీక' అనే ఫాస్ట్ బీట్ ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ శుక్రవారం రోజున విడుదల చేశారు. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన తనదైన శైలిలో మరో సూపర్బ్ ట్యూన్‌తో సవదీక సాంగ్‌ను కంపోజ్ చేశారు. ఆంథోని దాసన్ పాడిన ఈ పాటను అరివు రాశారు. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను, వైవిధ్యమైన చిత్రాలతో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను నిర్మిస్తోన్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. యాక్షన్ కింగ్ అర్జున్, త్రిష ప్రధాన పాత్రల్లో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కసండ్ర, నిఖిల్ నాయర్ తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు. 'విడాముయర్చి' సినిమా శాటిలైట్ హక్కులను సన్ టీవీ సా చ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. సోనీ మ్యూజిక్ ద్వారా ఆడియో విడుదలవుతుంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.